అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శుక్రవారం 25 జూలై 2025 పేజీలు : 04







# సీఎం నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన క్యాబినెట్ సమావేశం

-హాజరైన రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్





రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన జరిగిన ఏపీ క్యాబినెట్ సమావేశం దృశ్యం, హాజరైన రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

**ఉరవకొండ, జూలై 24 ప్రభాతవార్త**

రాష్ట్ర రాజధాని అమరావతిలో గురువారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన ఆవధ్రప్రదేశ్ రాష్ట్ర క్యాబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ హాజరయ్యారు. సుదర్ఘీంగా కొనసాగిన ఈ సమావేశంలో రాష్ట్రంలో రూ.50వేల కోట్ల పెట్టుబడులకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపారు. సాగు భూమిని వ్యవసాయేతర భూమిగా మార్చే చట్టంపై, ఎలక్ట్రానిక్స్ తయారీ పాలసీ, సీఆర్డీఏ నిర్ణయాలపై చర్చ కొనసాగింది. లేఔట్ల క్రమబద్ధీకరణకు సంబంధించి చట్ట సవరణ, వీఎం ఆర్డీఏ పరిధిలో భూమి సేకరణ, నీటి సరఫరా, సీపేజీ నిర్వహణ ప్యాకేజీలు, ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్ షిప్ లేఔట్లకు కమిటీ సిఫార్సులు, వార్డు, వెల్ఫేర్, డెవలప్‌మెంట్ కార్యదర్శి పోస్టుల అప్‌గ్రేడ్ తదితర అంశాలపై చర్చించారు.

# ఆడపిల్లల భద్రతకు ప్రభుత్వం పెద్దపీట

- చట్టాలపై సంపూర్ణ అవగాహన ఉండాలి - సెల్ ఫోన్, టెక్నాలజీ వాడకంపై జాగ్రత్తలు అవసరం
- రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ








**సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, జిల్లా ఎస్పీ వి. రత్న**

**శ్రీ సత్యసాయి జిల్లా, జూలై 24, ప్రభాతవార్త ప్రతినిధి**

ఆడపిల్లలు, మహిళల భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ అన్నారు. గురువారం స్థానిక సాయి అరామం ఫంక్షన్ హాల్ నందు స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళల సంక్షేమం, భద్రత, మరియు హక్కుల పై జిల్లా స్థాయి అవగాహన కార్యక్రమం పెద్ద ఎత్తున జరిగింది. తొలుత జ్యోతి ప్రజ్వలన గావించి, ప్రార్థన గీతంతో కార్యక్రమం ప్రారంభమైంది. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ తో పాటు జిల్లా ఎస్పీ వి.రత్న, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, మహిళా డి.ఎస్.పి ఆదినారాయణ, డీఈవో కృష్ణయ్య, ఎస్ ఎస్ ఏ పి ఓ దేవరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ తొలుత స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చిత్ర ప్రదర్శన ను తిలకించారు. అనంతరం మహిళల రక్షణ, భద్రతా మరియు సాధికారత కోసం నేను సైతం అన్న ఫ్లెక్సీ పై సంతకాలు చేశారు. తదనంతరం ఆమె మాట్లాడుతూ ఆడపిల్లలు, మహిళలు భద్రత, చట్టాలు, హక్కుల పై అవగాహన పొంది ఉండి ఎదురయ్యే సమస్యలను ధైర్యంగా తెలివిగా తమకు తామే పరిష్కరించుకోవాలని అన్నారు. ముఖ్యంగా ప్రభుత్వం మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యతనిస్తూ ముందుకెళ్తోందని అన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరికి మహిళా చట్టాలపై సంపూర్ణ అవగాహన ఎంతో ముఖ్యమన్నారు. పాఠశాలలలో, కళాశాలలో విద్యార్థినీలు ఇప్పటి నుండే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక చట్టాలతో పాటు మహిళా రక్షణ, భద్రత సాధికారత లపై చైతన్యవంతులు కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎప్పుడైనా ఎక్కడైనా ఒక ఘటన జరిగినప్పుడే కాకుండా వాటిని ముందస్తుగా నివారించడానికి చర్యలు తీసుకోవడం ముఖ్యమన్నారు. బాల్య వివాహాలు, గృహహింస, మహిళా ఉద్యోగుల వేధింపులు, మైనర్ బాలికలపై వేధింపులు, ఫిర్యాదులు వస్తున్నందున క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి వాటిని నివారించడానికి కమిషన్ ద్వారా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. కాలేజీ అమ్మాయిలు శక్తి యాప్ ను తప్పక డౌన్లోడ్ చేసుకోవాలని అన్నారు. మహిళలకు ఏదైనా సమస్య ఎదురైతే ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలన్నారు. మోసపూరిత మాటలు నమ్మవద్దని, తమ భవిష్యత్తును నష్టపోకుండా చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చుటకు సంకల్పించాలని అన్నారు. ముఖ్యంగా బాలికలు మహిళలు విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. తెలిసి తెలియక చెడు అలవాట్లకు లోనై జీవితాన్ని నాశనం చేసుకోకూడదని అన్నారు. సెల్ఫోన్ జీవితంలో ఒక భాగం అయిందని దానిని మంచిగా వినియోగించుకోవాలని అన్నారు. తెలిసి తెలియని వయసులో చెడు మంచి గ్రహించలేక చెడు ఆకర్షణలో పడి జీవితాలను అధోగణం చేసుకోకూడదని అన్నారు. తల్లిదండ్రులు వారి ఆడపిల్లలతోపాటు మగ పిల్లలకు కూడా బాధ్యతను తెలియజేయాలని అన్నారు. ఆడపిల్లలు ప్రతిక్షణం రక్షణలో ఉండే విధంగా ప్రవర్తించాలని అన్నారు. ఆడపిల్లలు శక్తి యాప్ ను తమ సెల్ ఫోన్లలో డౌన్లోడ్ చేసుకోవాలని, ఎలాంటి అనుమానం కలిగిన అందులో మెసేజ్ ను పంపడం చేయాలని అన్నారు. సమాజంలో జరుగుతున్న ఘటనలు, అఘాయిత్యాలను ముందుగానే గ్రహించి సమస్య నుండి బయట పడే విధంగా ఉండాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల భద్రతకు అనేక కార్యక్రమాలు ప్రవేశపెట్టడం జరిగిందని వాటిని గమనించి ఎలాంటి సమస్యను తెచ్చుకోకుండా బయటపడాలని అన్నారు. నేటి యువతకు సినిమాలపై ఎక్కువ ప్రభావం ఉన్నారని దూరంగా ఉండాలని, ప్రభుత్వం నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలలో పాల్గొని చైతన్యవంతులు కావాలని అన్నారు. జిల్లాలో బాల్య వివాహాలు జరగకుండా కట్టు దిట్టమైన చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. అమ్మాయిలు చదువుపై ఆసక్తి చూపాలని, తొందరపాటు నిర్ణయాలు తీసుకుని భవిష్యత్తును అంధకారంలోకి నెట్టుకోవద్దని సూచించారు. మహిళలు చదువుకున్నా కానీ గృహహింసకు పాల్పడడం శోచనీయమని అన్నారు. తదనంతరం పలువురు మహిళల నుండి అనేక సమస్యలతో కూడిన అర్జీలను మహిళా కమిషన్ చైర్ పర్సన్ కు అందించారు. జిల్లా ఎస్పీ వి రత్న మాట్లాడుతూ మహిళల సంక్షేమం, భద్రత మరియు హక్కులపై అవగాహన కార్యక్రమం ఎంతో మంచిదని ఆడపిల్లలు మహిళలు ఇలాంటి అవగాహన కార్యక్రమాలలో పాలుపంచుకొని చైతన్యవంతులు కావాలని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు పోలీస్ శాఖ తరపున జిల్లాలో నిర్వహించడం జరిగిందని ఈ సందర్భంగా అన్నారు. ముఖ్యంగా ఆడపిల్లలు మహిళల భద్రత కొరకు ఈగల్ యాప్ టోల్ ఫ్రీ నంబరు 1972 ఏర్పాటు చేయడం జరిగిందని సమాచారం అందించిన వెంటనే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. యువత చెడు కు అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకోకుండా ఉండాలని ఉన్నతిగా చదువుకొని ఉన్నత స్థితికి వెళ్లాలని అన్నారు. భావి భారత పౌరులుగా తమ జీవితాలను మలుచుకోవాలని చెడు అలవాట్లకు లోనై ఆరోగ్యాలు పాడు చేసుకోకూడదని జీవితాలు నాశనం చేసుకోవద్దని అన్నారు. పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలకు ఆడ మగ తేడా లేకుండా సమానంగా చూడాలని అన్నారు. ఆడపిల్లలు మగవారితో పాటు అన్ని పనులు చేయడం జరుగుతుందని ఆడపిల్లలు అంతరిక్ష యాత్రను కూడా చేయడం జరిగిందని ఈ సందర్భంగా అన్నారు. సమస్య వచ్చిన ధైర్యంగా ఎదుర్కొనే శక్తిని సంపాదించుకోవాలని అది ఒక విద్య వల్లే వస్తుందని ఆమె అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా రక్షణ కొరకు అనేక కార్యక్రమాలను చేపట్టి అమలు చేస్తోందని వినియోగించుకోవాలని అన్నారు. తల్లిదండ్రులకు ఆడపిల్లలు బయటకు వెళ్లే ముందు ఫలానా చోటికి వెళుతున్నామని సమాచారం ఇచ్చి వెళ్లాలని, అలాగే వెళ్లిన తర్వాత కూడా సమాచారం అందించాలని అన్నారు. ఆడపిల్లలు మహిళలు చట్టాలు హక్కులపై తప్పక అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అనంతరం రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ " ఆపదలో ఉన్న మహిళలను ఆదుకోవడము ప్రభుత్వ ధ్యేయం" పోస్టర్‌ను, " ది సేఫ్టీ నెట్ ప్రొటెక్టింగ్ చిల్డ్రన్ ఇన్ ది డిజిటల్ ఏజ్" పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, పాఠశాల, కళాశాల విద్యార్థినిలు, వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.




పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం















# అక్రమాలకు పాల్పడిన టీచర్లలపై చర్యలకు రంగం సిద్ధం...!

**- ఇప్పటికే ఒక టీచర్‌కు ఆర్టికల్ ఆఫ్ ఛార్జెస్ ప్రేమ్- మిగిలిన టీచర్లపై విచారణకు ఆదేశం**
**- విచారణ అధికారులుగా డీవైఈవోలు, ఎంఈవోలు - ఉత్తర్వులు జారీ చేసిన డీఈవో ఎం.ప్రసాద్ బాబు**
**- వరుస వార్త కథనాల ప్రభావం**

**అనంతపురం న్యూటౌన్, జూలై 24 ప్రభాతవార్త**

బదిలీల్లో అక్రమాలకు పాల్పడిన టీచర్లపై చర్యలు తీసుకోవడానికి జిల్లా విద్యాశాఖ అధికారులు రంగం సిద్ధం చేశారు. ఇప్పటికే ఒక ఎస్జీటీ టీచర్‌పై విచారణ చేసి ఆర్టికల్ ఆఫ్ ఛార్జెస్ ప్రేమ్ చేశారు. మిగిలిన టీచర్లపై కూడా డిప్యూటీ డీఈవోలు, ఎంఈవోలను విచారణకు ఆదేశిస్తూ జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.ప్రసాద్ బాబు ఉత్తర్వులు జారీ చేశారు.




ఉమ్మడి అనంతపురం జిల్లాలో గత నెలలో టీచర్ల బదిలీల కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ బదిలీల్లో పదుల సంఖ్యలోని టీచర్లు స్పౌజ్ దుర్వినియోగం, అదనంగా ఓల్డ్‌స్టేషన్ పాయింట్లు వేసుకోవడం, బోగస్ సర్టిఫికెట్లతో అక్రమాలకు పాల్పడటంతో అప్పట్లోనే వార్త దినపత్రికల్లో ఆధారాలతో సహా వరుస కథనాలు ప్రచురితం అయ్యాయి. ఇందుకు ఉన్నతాధికారులు స్పందించి విచారణ చేసి చర్యలు తీసుకోవాలని డీఈవోకు ఆదేశాలు జారీ చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డీఈవో కూడా చర్యలు తీసుకోవడానికి ముందడుగు వేస్తున్నారు. అందులో భాగంగా సోమందేపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో పనిచేస్తున్న టీచర్ విశ్వనాథ్ భార్య స్కూల్ అసిస్టెంట్ పి.ఉషారాణి బదిలీల్లో స్పౌజ్‌ను వినియోగించి తనకల్లుకు బదిలీ అయ్యారు. దీనిపై ధర్మవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ పామిడికి బదిలీ అయిన టీచర్ భాస్కర్‌చంద్ర ఫిర్యాదు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేయడంతో విచారణ చేసి నివేదిక అందజేయాలని ధర్మవరం డీవైఈవో అయిన శ్రీసత్యసాయి జిల్లా డీఈవో కిష్టప్పను ఆదేశిస్తూ డీఈవో ఎం.ప్రసాద్ బాబు ఈనెల 2న ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే ధర్మవరం మున్సిపాలిటీలో పనిచేస్తున్న ఎస్జీటీ మహిళ టీచర్ భర్త ఎస్జీటీ టీచర్ సుధాకర్ స్పౌజ్‌ను వినియోగించి పామిడి మండలానికి బదిలీ అయ్యారు. దీనిపై గుత్తి డీవైఈవో మల్లారెడ్డితో విచారణ చేయించగా...నిజమేనని తెలడంతో ఆ టీచర్‌పై ఆర్టికల్ ఆఫ్ చార్జెస్ ప్రేమ్ చేస్తూ డీఈవో ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే నార్పల మండలంలో పనిచేస్తున్న మహిళా టీచర్ భర్త నిమ్మల శ్రీనివాసులు స్పౌజ్‌ను వినియోగించి బుక్కరాయసముద్రం మండలంలోని కొర్రపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బదిలీ అయ్యారు. అలాగే శ్రీ సత్యసాయి జిల్లా బుక్కపట్నం మండలం పాముదుర్తి జెడ్పీహెచ్‌ఎస్‌లో పనిచేస్తున్న టీచర్ వెంకటరమణ భార్య గణితం స్కూల్ అసిస్టెంట్ రమాదేవి స్పౌజ్ పాయింట్లు వినియోగించి బ్రహ్మసముద్రం మండలం భైరవసముద్రం ఎంపీపీఎస్‌కు పీఎస్ హెచ్‌ఎంగా దిలీ అయ్యారు. అలాగే కర్నూల్ జిల్లాలో పనిచేస్తున్న ఓ ఉద్యోగి భార్య లతాదేవి స్పౌజ్ పాయింట్లుతో అనంతపురం రూరల్ మండలం కెకె కాలనీ యూపీ స్కూల్‌కు బదిలీ అయ్యారు. ఈ ముగ్గురు టీచర్ల అక్రమాలపై విచారణ చేసి పది రోజుల్లో నివేదిక అందజేయాలని అనంతపురం డీవైఈవో శ్రీనివాసరావుకు ఆదేశాలు జారీ చేస్తూ డీఈవో ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే అమరాపురం మండలం వలస జెడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎంగా పనిచేస్తున్న చంద్రమౌళి భార్య ఎస్జీటీ టీచర్ విజయ స్పౌజ్ పాయింట్లుతో రామగిరి మండలం కుంటిమిద్ది పాఠశాలకు బదిలీ అయ్యారు. అలాగే సోమందేపల్లి మండలం చల్లపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో పనిచేస్తున్న ఓ టీచర్ భార్య ఎస్జీటీ టీచర్ వి.రాధ స్పౌజ్‌ను వినియోగించి గోరంట్ల మండలంలోని మల్లపల్లి ఎంపీపీఎస్‌కు బదిలీ అయ్యారు. అలాగే కర్నూల్ జిల్లాలో పనిచేస్తున్న ఓ ఎంఈవో భర్త స్కూల్ అసిస్టెంట్ సుధాకర్ స్పౌజ్ పాయింట్లు ద్వారా ధర్మవరం మండలం చిగిచెర్ల జెడ్పీహెచ్‌ఎస్‌లో పనిచేస్తూ పోతుకుంటకు బదిలీ అయ్యారు. అలాగే చిలమత్తూరు మండలం సోమగట్ట జెడ్పీహెచ్‌ఎస్‌లో పనిచేస్తున్న ఓ టీచర్ భార్య సునంద స్పౌజ్ పాయింట్లుతో గోరంట్ల మండలం పాలసముద్రం ఎంపీపీఎస్‌కు బదిలీ అయ్యారు. అలాగే ధర్మవరంలో పనిచేస్తున్న ఓ టీచర్ భార్య ఎస్జీటీ టీచర్ పద్మజ స్పౌజ్ పాయింట్లుతో సికెపల్లి ఎంపీపీఎస్‌కు బదిలీ అయ్యారు. అలాగే అనంతపురం జిల్లాలో పనిచేస్తున్న ఓ మహిళా టీచర్ భర్త పవన్‌కుమార్ స్పౌజ్ పాయింట్లతో ధర్మవరం మండలం నాగలాపురం ఎంపీపీఎస్‌కు బదిలీ అయ్యారు. ఇలా ఈ టీచర్లు బదిలీల్లో అక్రమాలకు పాల్పడినట్లు అధికారుల దృష్టికి రావడంతో డీవోవైఈవో - ఆయా మండల ఎంఈవోలతో విచారణకు ఆదేశించారు. అంతే కాకుండా బోగస్ సర్టిఫికెట్లు ద్వారా అక్రమాలకు పాల్పడిన టీచర్లపై కూడా విచారణకు ఆదేశించారు. విచారణలో అక్రమాలకు పాల్పడినట్లు రుజువు అయితే వారిని సస్పెండ్ చేసి ఫోర్త్ క్యాటగిరీ స్థానాలకు బదిలీ చేయాలని ప్రభుత్వ నిబంధన వుంది. అలాగే శాఖపరమైన చర్యలలో భాగంగా ఇంక్రిమెంట్లు కూడా కట్ చేయనున్నట్లు జిల్లా విద్యాశాఖ ద్వారా అందిన సమాచారం. ఈ విషయం భయటకు రావడంతో అక్రమార్కుల గుండెల్లో టెన్షన్ మొదలైంది.

## ఏసీబీ వలలో కళ్యాణదుర్గం సబ్ రిజిస్టర్ నారాయణస్వామి

**అనంతపురం, అక్టోబర్ 24, (ప్రభాత వార్త బ్యూరో)**

కళ్యాణదుర్గం సబ్ రిజిస్ట్రార్ నారాయణస్వామి గురువారం రాత్రి ఏసీబీ వలలో పడ్డారు. అనంతపురంలో ఏసీబీ అధికారులు ట్రాప్ చేసినట్లు సమాచారం. పక్కా సమాచారంతో రూ.లక్షల సొమ్ము ను తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు బృందం రైడ్ చేసి పట్టుకున్నట్లు సమాచారం. కొంత కాలంగా సబ్ రిజిస్ట్రార్ నారాయణస్వామిపై ఏసీబీ అధికారులు నిఘా పెట్టారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సూపరెండెంట్ గా ఉన్న నారాయణ స్వామి ఇంచార్జ్ బాధ్యతలు నిర్వహిస్తూ వచ్చారు. కళ్యాణదుర్గం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద ఏసీబీ అధికారులు మకాం వేసినట్లు తెలియ వచ్చింది.

# సోలార్ విద్యుత్ ఏర్పాటుకు ఇచ్చే సబ్సిడిని సద్వినియోగం చేసుకోండి

- ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు శ్రావణి



సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసనాయుడు



అవగాహన సదస్సుకు హాజరైన టిడిపి నాయకులు

**శింగనమల, జులై 23 ప్రభాతవార్త**

ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన పథకం గురించి మండల కేంద్రంలో ఎల్విన్ ఎనర్జీ సంస్థ గురువారం ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బండారు శ్రావణి, ఎల్విన్ ఎనర్జీ సంస్థ ఎండి విజయ్‌భాస్కర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఇళ్ల పై కప్పులపై సౌరపలకలు ఏర్పాటు చేసుకుని సౌర విద్యుత్ పొందడానికి ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన పథకం ప్రారంభించిందని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా సోలార్ పలకలు ఏర్పాటు చేస్తున్నట్లు సబ్సిడితో కూడిన పథకం కొరకు 75.021 కోట్లు కేటాయించిందని తెలిపారు. 2 కిలోవాట్ల సామర్థ్యానికి 60శాతం, అంతకు పైబడిన యూనిట్లకు 40 శాతం మొత్తాన్ని రాయితీ కింద అందిస్తామన్నారు. ఈ పథకం ద్వారా సౌర పలకల అమరిక ఖర్చుపై ప్రభుత్వ రాయితీని పొందవచ్చని, విద్యుత్ బిల్లులోఖర్చు తగ్గుతుందన్నారు. అంతేకాకుండా మిగులు విద్యుత్ అమ్మడం ద్వారా సొమ్ము పొందవచ్చని తెలిపారు. 3 కిలోవాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తి ఏర్పాటు చేయడానికి 1.45 లక్షలు ఖర్చు అయితే గరిష్టంగా 75వేలు రాయితీ అందిస్తుందని, అవసరమైతే బ్యాంకు రుణం పొందవచ్చని తెలిపారు. ఇంటిపై ఏర్పాటు చేసుకునే సోలార్ వ్యవస్థ ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్‌లో తొలి 300 యూనిట్లు లబ్దిదారుడు ఉచితంగా వాడుకోవచ్చు, మిగిలిన విద్యుత్‌ను నెట్ మీటరింగ్ ద్వారా విక్రయించుకుంటే ఆదాయం కూడా లభిస్తుందన్నారు. రైతులు కూడా సోలార్ విద్యుత్ పంపు సెట్ల వాడకంతో నిరాటంకంగా నీరు సరఫరా చేసుకుని పంటలు పుష్కలంగా పండేందుకు ఎంతో ఉపయోగపడుతుందన్నా ఏదైనా సంఘటనతో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడితే సోలార్ విద్యుత్ సరఫరాతో విద్యుత్ సమస్యను పారద్రోల వచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడిసిసి బ్యాంకు చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, టిడిపి రాష్ట్ర నాయకులు ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసనాయుడు, ట్రాన్స్‌కో ఏడి రమేష్, టిడిపి మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ, టిడిపి మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ, సింగిల్ విండో అధ్యక్షులు గుర్రం లక్ష్మినారాయణ, ఆయకట్టు అధ్యక్షులు బి.సత్యనారాయణ, టిడిపి సీనియర్ నాయకులు లాయర్ ఈశ్వర్‌రెడ్డి, ఎంపిడిఓ భాస్కర్, టిడిపి సీనియర్ నాయకులు గోరంట్ల మారుతినాయుడు, దాసరి గంగాధర్, మాసుల్ చంద్రమోహన్, సి.వెంకటేష్, అనిల్‌కుమార్, చెన్నయ్య, రహంతుల్లా, మండల వ్యవసాయ అధికారి అన్వేష్‌కుమార్, బ్యాళ్ల నాగేంద్ర, రమేష్, ఏపిఎం ఈశ్వరయ్య, డిప్యూటీ ఎంపిడిఓ విజయభాస్కర్, పంచాయితీ కార్యదర్శి తిప్పేస్వామి, ఏపిఓ భాగ్యలక్ష్మి, విఆర్ఓ తాతయ్య తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీలకు పైసల్లేవ్ !

-15వ ఆర్థిక సంఘం నిధుల విడుదలలో తీవ్ర జాప్యం
- 7 నెలలైనా విడుదల కాని రూ.1,121 కోట్లు
- ఆందోళన బాటలో సర్పంచులు.

**అనంతపురం రూరల్ జులై 24 ప్రభాతవార్త**



స్థానిక సంస్థలను స్థానిక ప్రభుత్వాలుగా మార్చాలి. పంచాయతీలకు నేరుగా నిధులు,స్థానిక సంస్థలకు ఆర్థిక, రాజకీయ,సామాజికపటుత్వం అవసరం. ఈ ఏడాది పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా మంగళగిరిలోని ఒక కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన వేడుకల్లో ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ అన్న మాటలు. కానీ స్థానిక సంస్థల వాస్తవ పరిస్థితి ఇందుకు పూర్తి భిన్నంగా ఉంది. అధిక సంఖ్యలో పంచాయతీలు తీవ్ర నిధుల కొరతను ఎదుర్కొంటున్నాయి. సిబ్బందికి జీతాలు చెల్లించలేని పరిస్థితిలో ఉన్నాయి. కేంద్రం నుంచి స్థానిక సంస్థల కోసం మంజూరు చేసిన 15వ ఆర్థిక సంఘం నిధుల విడుదలలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర జాప్యం చేస్తోంది. గత ఆర్థిక సంవత్సరంలో (2024-25) రాష్ట్రానికి 15వ ఆర్థిక సంఘం రూ.2,152 కోట్ల నిధులు కేటాయించింది. ఈ మొత్తంలో రూ.2,109 కోట్లను విడుదల చేసింది. 2024 సెప్టెంబరులో మొదటి విడత టైడ్, అన్‌టైడ్ గ్రాంటు మొత్తం రూ.988.76 కోట్లు విడుదల చేయగా, రెండవ విడత డిసెంబరు రెండవవారంలో రూ.1,121.21 కోట్లు విడుదల చేసింది. నిధులు విడుదలై 7 నెలలైనా రాష్ట్రం స్థానిక సంస్థలకు బదలాయించలేదు. ఆర్థికసంఘంని బంధనల ప్రకారం నిధులు విడుదల చేసిన 10 పని దినాల్లో ఈ నిధులను రాష్ట్రప్రభుత్వం స్థానిక సంస్థలకు కేటాయించాల్సి ఉంది. గడువు దాటితే, సాధ్యమైనంత త్వరగా నిధులు విడుదల చేయడంతో పాటు మార్కెట్ అప్పులకు చెల్లిస్తున్న విధంగా వడ్డీని చెల్లించాల్సి ఉంది. ఈ ఏడాది నిధులపైనా ప్రభావం ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి (2025-26) 15వ ఆర్థిక సంఘం రూ.2,099 కోట్లను రాష్ట్రానికి కేటాయించింది. ఈ నిధుల్లో మొదటి విడత సుమారు రూ.980 కోట్లు మరో రెండు నెలల్లో విడుదల కావాల్సి ఉంది. గతేడాది కేటాయించిన నిధులు స్థానిక సంస్థలకు బదలాయించక పోవడంతో కేంద్రానికి యుసిలు సమర్పించడం సాధ్యం కాదు. దీంతో ఈ ఏడాది నిధుల విడుదలను నిలిపి వేస్తోంది. కాబట్టి ప్రభుత్వ చర్యల కారణంగాఈఏడాదిరావాల్సిన ఆర్థిక సంఘం నిధులు స్థానిక సంస్థలకు సరైన సమయంలో అందే అవకాశం లేదు.

02ATP27_02ATP27.qxd 24-07-2025 PM 10:14 Page 1



## ఓటర్లకు అవగాహన కల్పించండి



సమావేశంలో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్

హిందూపురం టౌన్ జులై 24 ప్రభాతవార్త

హిందూపురం నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ఓటర్లకు ఫారం 6,7,8 లపై పూర్తిగా అవగాహన కల్పించాలని. జాయింట్ కలెక్టర్, ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారి అభిషేక్ కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం హిందూపురం తహసిల్దార్ కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ మాట్లాడుతూ కొత్తగా ఏర్పాటు చేయవలసిన పోలింగ్ స్టేషన్లు, ఓటర్ల సౌకర్యాలు అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, తదితర అంశాలపై రాజకీయ పార్టీ నాయకులతో చర్చించారు. ఓటర్ల జాబితాలో కొత్తగా ఓటు హక్కు నమోదు చేసుకోవాలనుకునే వారు ఫారం 6 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని దీనికి 18 సంవత్సరాలు పూర్తి అయిన ప్రతి భారతీయుడు అర్హుడని దీనిని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని తెలిపారు, ఓటర్ల జాబితాలో తప్పుల నియంత్రణ తొలగింపు కోసం ఫారం 7 ఉపయోగించుకోవాలని అన్నారు, ఇప్పటికే ఓటర్ల జాబితాలో ఉన్న ఓటర్లు తమ వివరాలలో మార్పులు సరిదిద్దేలా ఈ ఫారం 8 ద్వారా చిరునామా ఫోటో పేరు వయసు మొబైల్ నెంబర్ తదితర మార్పులు చేసుకోవచ్చని తెలిపారు. అదేవిధంగా ప్రతినిధులు తమ ప్రాంతాల్లో పౌరులకు ఈ ఫారాలపై అవగాహన కల్పించి ప్రజలకు సులభంగా ఎన్నికల ప్రక్రియలో పాల్గొనేలా చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హిందూపురం తాహసిల్దార్ వెంకటేశు, లేపాక్షి తహసిల్దార్ సౌజన్య లక్ష్మి, చిలమత్తూరు తాసిల్దార్ నటరాజ్, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, రెవెన్యూ ఇన్స్పెక్టర్ అమరేంద్ర, రాజకీయ పార్టీ నాయకులు ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## గాయత్రి ఆలయంలో ప్రత్యేక పూజలు

హిందూపురం టౌన్ జులై 24 ప్రభాతవార్త



పట్టణంలోని ఇందిరానగర్లో వెలసిన శ్రీ గాయత్రీ దేవిఆలయంలో అమావాస్య సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మొదట అమ్మవారికి వివిధ అభిషేకాలు నిర్వహించి, అనంతరం ప్రత్యేక పుష్పాలతో అలంకరించి అర్చనలు నిర్వహించారు. అదే విధంగా అమావాస్య సందర్భంగా ఆలయ ఆవరణలో అమ్మవారికి వట్టి మిరపకాయలతో హోమం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలలో భక్తుల పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## కర్ణాటక మద్యం స్వాధీనం

హిందూపురం టౌన్ జులై 24 ప్రభాతవార్త



మద్యం చూపుతున్న ఎక్సైజ్ పోలీసులు

హిందూపురం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పోచనపల్లి దారిలో ఓ వ్యక్తి అక్రమ మద్యం తరలిస్తుండగా అతని వద్ద నుండి 188 మద్యం పాకెట్లు స్వాధీనం చేసుకొని అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు ఎక్సైజ్ సీఐ లక్ష్మీ దుర్గయ్య తెలిపారు. అదేవిధంగా కర్ణాటక మద్యం కేసుల్లో ముద్దాయిలైన నలుగురు పాత ముద్దాయిలను ఒక్కొక్కరికి సంవత్సరం కాలానికి లక్ష రూపాయల పూచికత్తు మీద బైండోవర్ కేసులు నమోదు చేశామని తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్సైలు పృథ్వి, ఫరూక్, నారాయణస్వామి, సిబ్బంది నరసింహ, వెంకటేష్, రమణ, సతీష్, అంజి, సురేష్, రవీంద్ర, కుమార్, రంగధామా, శివ, సుధాకర్ రెడ్డి, పాల్గొన్నారు.

## మధ్యవర్తులను నమ్మి మోసపోకండి ఎస్ఓ మహాలక్ష్మి

బ్రహ్మసముద్రం జూలై 24 ప్రభాతవార్త



పాఠశాల ప్రిన్సిపల్ మహాలక్ష్మి

బ్రహ్మసముద్రం మండలం కస్తూరిబా గాంధీ పాఠశాల ప్రవేశం కొరకు నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఒంటరి మహిళకు జరిగిన అన్యాయం బాధాకరం ఎస్.ఓ మహాలక్ష్మి ఆరవ తరగతిలో ప్రవేశం కొరకు కొందరు వేధించారని మహిళా ఇచ్చిన ఫిర్యాదు సోషల్ మీడియాలో వచ్చిన వీడియోలు వైరల్ కావడంతో వివిధ పత్రికలు మీడియాలో వచ్చిన వార్తలకు స్పందనగా కస్తూరిబా గాంధీ పాఠశాల ఎస్ఓ మహాలక్ష్మి స్పందిస్తూ ఆన్లైన్ ద్వారా ప్రవేశం కొరకు వచ్చిన సీట్లకు మాత్రమే మా పాఠశాలలో విద్యార్థులను చేర్చుకున్నాము బయట వ్యక్తులు చెప్పినవారికి ఎటువంటి సీటు కేటాయించలేదు నా పేరు చెప్పుకొని ఎవరైనా డబ్బులు మరి ఏ విధమైన సహాయం అడిగి సీటు ఇప్పిస్తానని చెప్పిన నమ్మి మోసపోకండి వివిధ పత్రికల్లో మీడియాలో వచ్చిన వార్తలకు మా పాఠశాలకు ఎటువంటి సంబంధం లేదు. ప్రజలు కోరడమైనది అని కేజీబీవీ ప్రిన్సిపల్ మహాలక్ష్మి పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

## బిసి బాలికల హాస్టల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన తహశీల్దార్

లేపాక్షి, జులై 24 ప్రభాతవార్త

మండల కేంద్రానికి సమీపంలోని బిసి బాలికల హాస్టల్‌ను తహశీల్దార్ సౌజన్యలక్ష్మి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్ గదలను ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు. వంటగది, స్టోర్ రూమ్ పరిశీలించారు, హాస్టల్‌ను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. హాస్టల్ గదుల్లోని విద్యార్థులను హాస్టల్ స్థితిగతులపై ఆరా తీశారు. నిర్దేశించిన సమయంలోనే భోజనాలు వడ్డిస్తున్నారా లేదా అని పేర్కొన్నారు. మెనూ ప్రకారం భోజనాలు అందిస్తున్నారా అని విద్యార్థులను ప్రశ్నించారు. ప్రతి ఒక్కరూ చక్కగా చదువుకోవాలని సూచించారు. హాస్టల్ స్థితిగతులపై నివేదికను కలెక్టర్‌కు నివేదిస్తానని ఆమె తెలిపారు.



విద్యార్థినులతో మాట్లాడుతున్న తహశీల్దార్ సౌజన్యలక్ష్మి

## తలారి వల్లూరమ్మకు నివాళులర్పించిన ఎమ్మెల్యే సురేంద్రబాబు

కంబదూరు , జూలై 24, ప్రభాతవార్త



తలారి వల్లూరమ్మ భౌతికాయానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు, తదితర నాయకులు

కంబదూరు మండల మాజీ వైస్ ఎంపీపీ తలారి ఎర్రిస్వామి తల్లి తలారి వల్లూరమ్మ అనారోగ్యంతో గురువారం ఉదయం మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు ఆమె భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో పలువురు టిడిపి నాయకులు ఉన్నారు.

## పోలేరమ్మ దేవతకు వెండి మొఖం అందించిన నహనుమంత రెడ్డి ఫ్యామిలీ

కనేకల్లు జూలై 24 ప్రభాతవార్త



ఆలయానికి వెండి ముఖాన్ని అందిస్తున్న హనుమంత్ రెడ్డి

మండల పరిధిలోని ఎర్రగుంట వద్దగల పోలేరమ్మ దేవాలయం (కోటయ్య క్యాంప్) శ్రీ పోలేరమ్మ వారి దేవస్థానంలో అమావాస్య సందర్భంగా శ్రీ పోలేరమ్మ వారి దేవస్థానం నందు అన్నదాన కార్యక్రమం పూజ కార్యక్రమాలు అక్కిరెడ్డి హనుమంత రెడ్డి భార్య శారద వాళ్ళ ఫ్యామిలీ అమ్మవారికి 35 గ్రాముల 45 వేల రూపాయలు నిలవగల వెండి ముఖాన్ని ఆలయ సభ్యులకు అందజేశారు. వీరి ఫ్యామిలీ శ్రీ పోలేరమ్మ అమ్మవారికి ప్రతి ఏటా ఏదో ఒక కార్యక్రమాలు చేపడుతూ అమ్మవారి ఆశీస్సులు పొందుతున్నారని ఆలయ అర్చకులు తెలిపారు.

## సమాచార హక్కు చట్టాన్ని సద్వినియోగం చేసుకోండి

-మండల వ్యవసాయాధికారి బి.రామకృష్ణుడు

ఉరవకొండ, జూలై 24 ప్రభాతవార్త




రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏవో బి.రామకృష్ణుడు

సమాచార హక్కు చట్టం 2005ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి బి.రామకృష్ణుడు అన్నారు. జిల్లా వ్యవసాయాధికారి ఆదేశాల మేరకు గురువారం ఉరవకొండ పట్టణంలోని రైతు సేవా కేంద్రంలో సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏవో బి.రామకృష్ణుడు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ద్వారా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోనూ అవసరమైన సమాచారాన్ని దరఖాస్తు చేసుకొని పొందేందుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, లబ్దిదారుల వివరాలు, భూములు, కేటాయింపులు, పట్టాలు, యంత్ర సామాగ్రి, కేసులు, వాటి వివరాలు ఇలా ఏ విషయాలనైనా దరఖాస్తు ద్వారా కోరి నిర్ణీత గడువులోపు సమాచారాన్ని పొందవచ్చన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా ప్రభుత్వ రికార్డులను కూడా తనిఖీ చేయవచ్చని వివరించారు. పాలనలో పారదర్శకత, జవాబుదారీ తనం పెంపొందించాలన్న ఉద్దేశంతో ఈ చట్టం తీసుకురావడం జరిగిందని దీన్ని సరైన పద్ధతిలో వినియోగించుకొని వివరాలను తెలుసుకోవచ్చని ఏవో వివరించారు.

## వైకుంఠ సమారాధనలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

గుమ్మఘట్ట జూలై 24 ప్రభాత వార్త



మండలంలోని, బిటిపి గ్రామంలో నారాయణ రెడ్డి వారి మాతృమూర్తి కీర్తిశేషులు రుద్రమ్మ గత రోజుల క్రితం మరణించారు. గురువారం స్వగృహంలో వైకుంఠ సమారాధన ఏర్పాటు చేయడంతో వైకుంఠ సమారాధన రాయదుర్గం మాజీ శాసనసభ్యులు కాపు రామచంద్రారెడ్డి మరియు వారి సతీమణి కాపు భారతి హాజరైనారు.

## రాయదుర్గం మండలం పాస్టర్స్ నూతన కమిటీ నియామకం

గుమ్మఘట్ట జూలై 24 ప్రభాతవార్త



తహశీల్దారుకు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

అనంతపురం జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డి వారి నెహెమ్యా నాగరాజ్ గారి ఆదేశాలమేరకు రాయదుర్గం నియోజకవర్గం పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పాస్టర్ బీ.సురేష్ , ఉపాధ్యక్షులు, పాస్టర్ మోషే , వర్కింగ్ ప్రెసిడెంట్ హరికృష్ణ సెక్రెటరీ బ్రదర్ పి సతీష్ దానియేలు ట్రెజరర్ పాస్టర్ జాన్ పాల్ మరియు కమిటి సభ్యుల సమక్షములో రాయదుర్గం మండలం లోని కేంచనపల్లి బెరాకా చర్చి లో రాయదుర్గం మండలం నూతన కమిటీని నియమించడం జరిగింది రాయదుర్గం మండల గౌరవ అధ్యక్షులుగా పాస్టర్ మోషే, గౌరవ సలహాదారులుగా (నాగరాజు) పౌలు కొంతనపల్లి ముఖ్య అధ్యక్షులుగా పాస్టర్ విక్రమ్ జంజురాంపల్లి, ఉపాధ్యక్షులుగా పాస్టర్ రామప్ప , సెక్రెటరీ పాస్టర్ జోసెఫ్ , జాయింట్ సెక్రెటరీ ప్రకాష్, ట్రెజరర్ రాజు , జాయింట్ ట్రెజరర్ మోషే రాయంపల్లి, ని.ది మెంబర్స్‌గా రాజన్న, ప్రసాద్ కమిటీ సభ్యులను ఎన్నుకోవడం అయినది ఈ కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ని,దిమెంబర్ నూతనముగా ఎన్నికైన రాయదుర్గం మండలం పాస్టర్స్ కమిటీ సభ్యులందరూ కలిసి రాయదుర్గం తహసీల్దార్ నాగరాజు ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి క్రైస్తవుల అభివృద్ధి సంక్షేమం గురించి మండల మరియు తాలూకా పాస్టర్స్ అసోసియేషన్ కమిటి సభ్యులందరూ కలిసి వారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ విషయానికి వారు స్పందిస్తూ అర్హతగలిగిన అంశాలన్నింటినీ పరిష్కరిస్తాము అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో తాలూకా వెల్ఫేర్ అసోసియేషన్ తాలూకా ఉపాదక్షులు బి.మోషే గారు, జాయింట్ సెక్రెటరీ జాన్సన్, రాయదుర్గం టౌన్ కన్వీనర్ రమేష్ రాయదుర్గం గుమ్మగట్ట మండల గౌరవ ఉపాధ్యక్షులు మోషే మండల ఉపాధ్యక్షులు మనోహర్, డి హీరేహాల్ మండల కన్వీనర్ ప్రసాద్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ చౌడేశ్వరి జయంతి

మహిళలు బోనాలతో ప్రదర్శన



శిరస్సుపై జ్యోతులతో మహిళలు

హిందూపురం జులై 24 ప్రభాతవార్త

జగన్మాత శ్రీ చౌడేశ్వరి జయంతి వేడుకలు హిందూపురం పట్టణంలోని ముదిరెడ్డిపల్లి లో గురువారం ఘనంగా జరిగాయి. ఆలయ ధర్మకర్త బండారు బాలాజీ, ఇతర కమిటీ సభ్యుల నేతృత్వంలో వేడుకలు నిర్వహించారు. తొగట వీర క్షత్రియుల ఇంటి ఇలవేల్పు చౌడేశ్వరి పుట్టినరోజు సందర్భంగా అమ్మవారి మూలవిరాట్ కు వెండి కవచ అలంకరణతో ప్రత్యేక పుష్పాలంకరణ



పాల్గొన్న నాయకులు

చేశారు. స్థానిక బాలయోగి ఆశ్రమం ప్రాంతం నుంచి మహిళలు బోనాలతో ఊరేగింపు ప్రారంభమై ముదిరెడ్డిపల్లి ప్రధాన రహదారి మీదుగా సాగుతూ ఆలయముకు చేరుకుంది. బోనాలతో పాల్గొన్న మహిళలకు చీర జాకెట్లను అందజేశారు. తదుపరి భక్తులకు అన్న సందర్భంగా చేశారు. ఈ వేడుకల్లో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, ముదిరెడ్డిపల్లి గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భవిత కోసం చదువులు కొనసాగిద్దాం

కంబదూరు, జూలై 24, ప్రభాతవార్త

చదువులను మధ్యలో ఆపేసిన వారు సార్వత్రిక విద్యాపీఠం అందిస్తు న్న



ఓపెన్ స్కూల్ విద్యాపీఠం పోస్టర్లను విడుదల చేస్తున్న అధికారులు

కోర్సుల ద్వారా చదువును కొనసా గించవచ్చునని ఎంఈఓలు మదన్ మోహన్, విజయ్ కుమారి లు తెలిపారు. సార్వత్రిక విద్యాపీఠం ఓపెన్ స్కూల్ 10వ తరగతి, ఇంటర్మీడియట్ సంబంధించిన పోస్టర్లను గురువారం కంబదూరు విద్యా శాఖధికారి కార్యాలయ ఆవరణంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ భవిత కోసం చదువులు కొనసాగించేందుకు ప్రయత్నించాలన్నారు. బడి మానేసిన విద్యార్థులు సచివాలయుల ద్వారా దరఖాస్తు చేసుకొని ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు. సందేహాల నివృత్తికి విద్యాధికారి కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్ చార్జ్ ఎంపీడీవో తిప్పయ్య, తదితర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా గుర్రం జాషువా జయంతి వేడుకలు

కళ్యాణదుర్గం టౌన్, జూలై 24, ప్రభాతవార్త

కళ్యాణదుర్గం పట్టణంలోని ప్రభుత్వ బాలుర కళాశాల నందు గురువారం వార్డెన్ నాగరాజు ఆధ్వర్యంలో మండల విద్యాధికారి శ్రీధర్ గారి ప్రోత్సాహంతో గుర్రం జాషువా గారి 54వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు



కార్యక్రమంలో మాట్లాడుతున్న తెలుగు కవి ఆది ఆంధ్ర తిప్పేస్వామి

మాట్లాడుతూ విద్యార్థులకు గుర్రం జాషువా చేసినటువంటి రచనలు సమాజానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీధర్, తెలుగు కవి ఆది ఆంధ్ర తిప్పేస్వామి, తాలూకా యూనియన్ ప్రెసిడెంట్ ఎర్రిస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు తిమ్మాలాపురం లక్ష్మణ, నగేష్, చల్ల కిషోర్ చౌదరి,సీనియర్ ఇంజనీర్ బిఎస్ఎన్ఎల్ నారాయణ , మల్లికార్జున,వెటర్నరీ డిపార్ట్మెంట్ చిరంజీవి, మహేష్, దామోదర్, సిబ్బంది పాల్గొన్నారు.

## పండ్ల తోటలు పెంచుకొనే రైతులకు శుభవార్త

బ్రహ్మ సముద్రం జులై 24 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం డివిజన్ రైతులకు ఉద్యాన శాఖ అమలు చేయు పథకాలపై కళ్యాణదుర్గం ఉద్యాన అధికారి కృష్ణ తేజ.యం. ఉద్యాన శాఖలోని ఈ ఆర్థిక సంవత్సరం 202526 సమ్మందించి అమలు చేయు పథకాలపై ఎం.ఐ.డి.హెచ్ మరియు ఆర్కే.వి.వై కింద ఫారం పాండ్లు, ప్యాక్ హౌసులు, సోలార్ కోల్డ్ రూమ్స్, కోల్డ్ రూమ్స్ ,40 50 రాయితీతో అందిస్తున్నారని అలాగే కొత్త తోటల విస్తరణ పథకం కింద మామిడి, చీని, దానిమ్మ ,నేరేడు వంటి పంటలకు కూడా 40 రాయితీ ఉందని ఈ అవకాశాన్ని ఉద్యాన రైతులు ముందుకొచ్చి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరియు పంట బీమా కింద ఎకరాకు అరటి (3000/),టమోటా(1600/),దానిమ్మ (3750), చీని ( 2750/) పంటలకు ప్రీమియం చెల్లించినట్లయితే ( ఈపంట నమోదు తప్పనిసరి )అకాల వర్షాలు వాతావరణంలో ఏదైనా మార్పులు వచ్చి పంట నష్టం జరిగినట్టయితే రైతులకు బీమా వర్తిస్తుందని కనుక రైతులు జులై 31లోగా కామన్ సర్వీస్ సెంటర్ నందు లేదా మీసేవ లేదా సచివాలయం నందు ప్రీమియం చెల్లించాలని తెలిపారు కనుక ఆసక్తి గల రైతులు ఈ అవకాశాన్ని తప్పకుండ వినియోగించుకోవాలని కోరారు.

## ఘనంగా శ్రీచౌడేశ్వరి అమ్మవారి జయంతి

చిలమత్తూరు, జూలై 24 ప్రభాతవార్త



శ్రీచౌడేశ్వరి అమ్మవారిని ఊరేగిస్తున్న భక్తులు

మండల కేంద్రంలోని శ్రీచౌడేశ్వరిదేవి ఆలయంలో గురువారం అమ్మవారి జయంతిని తొగటవీరక్షత్రియ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సాయంత్రం గ్రామంలో నిర్వహించిన అమ్మవారి గ్రామోత్సవం భక్తులను ఆకట్టుకుంది. గ్రామస్థులు, భక్తులు పెద్దసంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో తొగటవీరక్షత్రియ సంఘం నాయకులు శ్రీనివాస్, ఆదిమూర్తి, ఆదినారాయణ, ఆంజనేయులు, చౌడప్ప, తదితరులు పాల్గొన్నారు.

## హనిమిరెడ్డి పల్లిలో పంట పొలాలను పరిశీలించిన ఎపిఎంఐపి అధికారి

బెలుగుప్ప, జులై 24 ప్రభాతవార్త



అనిమిరెడ్డి పల్లిలో పంట పొలాలను పరిశీలిస్తున్న ఎపిఎంఐపి అధికారి

బెలుగుప్ప మండల పరిధి లోని అనిమిరెడ్డి పల్లి గ్రామంలో గురువారం ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు అధికారి రఘునాథరెడ్డి, అసిస్టెంట్ మైక్రో ఇరిగేషన్ ఇరిగేషన్ ప్రాజెక్టు అధికారి ధనుంజయ అనిమిరెడ్డి పల్లిలో వీరేష్ అనే రైతు తోటను పరిశీలించారు. అందుకు సంబంధించిన రసాయన ఎరువులను ఏ విధంగా వాడాలని, బిందు సేద్య పరికరాలతో వాడాలని రైతుకు తెలియజేశారు. అందులో భాగంగా ఎస్సీ, ఎస్టీ రైతులకు ఐదు ఎకరాల లోపు ఉన్నవారికి 100 శాతం డ్రిప్, స్ప్రింక్లర్లు ప్రభుత్వం సబ్సిడితో అందిస్తుందని తెలిపారు. 10 ఎకరాలలోపు ఉన్నవారికి 90శాతం పైపులు, స్ప్రింక్లర్లను అందజేస్తుందని, 10 ఎకరాలు పైనున్న రైతులకు 50 శాతం సబ్సిడితో అందిస్తామని తెలిపారు. ప్రతి ఒక్క రైతు దీనిని సద్వినియోగం చేసుకోవాలని 41 పైపులు, 9గన్నులు రూ.19,200 అని, 31పైపులు, 5 గన్నులు 13000 అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల డ్రిప్ ఇరిగేషన్ ప్రాజెక్టు అధికారి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## కోణాపురం మహిళా సంఘాలలో 30 లక్షలు దుర్వినియోగం చేసిన ఆనిమేటర్



ఏపిఎంతో మాట్లాడుతున్న సంఘ సభ్యులు దృశ్యం

బెలుగుప్ప, జులై 24 ప్రభాతవార్త

మండల పరిధిలో కోణాపురం గ్రామంలో మహిళా సంఘాలు డి.రుద్రమ దేవి మహిళా సంఘం, మంజునాథ మహిళా సంఘంకు సంబంధించిన పొదుపు సంఘాల బుక్కుల్లో ఒకదానిలో 45వేలు, ఇంకోదానిలో 22,500 వేల రూపాయలు, పొదుపు సంఘాల వారు కళ్యాణదుర్గం యూనియన్ బ్యాంకు వారు విత్‌డ్రా చేసుకున్నారు. ఆ మహిళా సంఘాలు గురువారం మా పొదుపునుంచి ఎందుకు తీసుకున్నారని అడగగా మహిళా సంఘానికి సంబంధించిన ఆనిమేటర్ భార్య చిట్టెమ్మ రూ.2 లక్షలు పర్సనల్ లోన్ తీసుకుని 10 నెలల నుంచి ఒక్క పైసా కూడా కట్టనందుకు పొదుపు సంఘాల నుంచి విత్‌డ్రా చేసుకున్నామని తెలిపారు. అందులో భాగంగా చిట్టెమ్మ సంఘ సభ్యులకు తెలియపర్చకుండా భర్త మల్లికార్జున ఎవరికీ తెలియకుండా పర్సనల్ లోన్ తీసుకుని ఇవ్వడం ద్వారా సంఘ సభ్యులు అతనిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం పోలీసు స్టేషన్‌లో కూడా ఫిర్యాదు చేశారు. రవితేజ వెలుగుమండల సంఘఏపిఎంసురేఖ ఆధ్వర్యంలో కూడా పంచాయితీ నిర్వహించారు. అందుకు గాను శుక్రవారం డబ్బులు సంఘ సభ్యులకు చెల్లిస్తామని తెలిపారు. మరల మా దగ్గర డబ్బులు లేవని చిట్టెమ్మ, మల్లికార్జునలు తెలియజేశారు. అందుకుగాను వీరిపై చర్యలు తీసుకోవాలని సంఘ సభ్యులు ఏపిఎంకు కూడా ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులకు న్యాయం చేయాలని వారు కోరారు.

## పొలం తగాదాలో ఇద్దరికి గాయాలు

బెలుగుప్ప, జులై 24 ప్రభాతవార్త



కొడవలితో దాడి చేస్తున్న బి.కృష్ణకుమార్ ,దాడిలో గాయపడిన బాధితులు

బెలుగుప్ప మండల పరిధిలో ఆవులన్న గ్రామంలో గురువారం ఆ గ్రామానికి చెందిన ఎస్కే నాగరాజు భార్య నాగలక్ష్మి, ట్రాక్టర్ డ్రైవర్ అశోక్ పొలంలో విత్తనాలు వేస్తూ ఉండగా అనంతపురం పట్టణానికి చెందిన బి.కృష్ణకుమార్ (రిటైర్డ్ ఏఎస్ఐ) పొలం నాదని, విత్తనాలు వేయ వద్దని వారిని హెచ్చరించాడు. ఈ పొలాన్ని మేము ఎస్కె నాగరాజు వద్ద నుంచి గుత్తుకు తీసుకుని వ్యవసాయం చేస్తున్నామని, వాదోపవాదాలు చోటు చేసుకోగా బి.కృష్ణకుమార్ వేట కొడవలితో ట్రాక్టర్ డ్రైవర్ అశోక్‌కుమార్‌పై దాడి చేయడంతో కుడిచేయికి తీవ్రంగా గాయపడ్డాడు. మరల నాగలక్ష్మిపై దాడి చేయగా ఆమె ఎడమ చేతికి తీవ్రంగా గాయం అయింది. వెంటనే వారిని పక్క పొలంలో ఉన్న రైతులు ఎస్కె నాగరాజుకు ఫోన్ చేయగా వెంటనే కారు తీసుకుని చికిత్స కోసం కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అందులోభాగంగా ఎస్కే నాగరాజు బెలుగుప్ప పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేస్తామని ఎస్ఐ శివ తెలిపారు.

## కృష్ణా జలాలకు పూజా కార్యక్రమం



జలహారతి ఇస్తున్న హెచ్ఎన్ఎస్ అధికారులు

బెలుగుప్ప, జులై 24 ప్రభాతవార్త

బెలుగుప్ప మండల పరిధిలో జీడిపల్లి రిజర్వాయర్ వరకు గురువారం ఉదయం 9:00 గంటలకు కృష్ణ జలాలు పరవళ్లు తొక్కుతూ జీడిపల్లి రిజర్వాయర్‌కు ప్రవేశించాయని డిఈఈ రామసుబ్బయ్య తెలిపారు. గ్రామానికి చెందిన సర్పంచు వెంకటనాయుడు, రైతులు, ప్రజలు, అధికారులు పరవళ్లు తొక్కుతున్న కృష్ణ జలాలకు వేద మంత్రాలతో జల హారతి నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. జీడిపల్లి రిజర్వాయర్‌కు 1197 క్యూసెక్కులు నీరు వస్తున్నాయని తెలిపారు. అందులో భాగంగా సర్పంచు మాట్లాడుతూ.. జీడిపల్లి రిజర్వాయర్ నుంచి ఊట నీరు రావడం వల్ల పంట పొలాలు, ఇండ్లు పూర్తిగా నిండిపోతాయని ఈ భవనాలకు, పొలాలకు నష్ట పరిహారం అందించాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ రాజ్య స్వరూప్, ఈఈ నాగరాజు, ఏఈ పృథ్వీసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నేత్రవైద్య శిబిరం

గుత్తి, జూలై 24 ప్రభాతవార్త

గుత్తి పట్టణంలో గురువారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా బెంగళూరుకు చెందిన శంకర్ నేత్రాలయ వైద్య సిబ్బంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా 45 మందిని శస్త్ర చికిత్సలకు ఎంపిక చేశారు. అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలను అందించారు. హాజరైన రోగులకు భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ గవర్నర్ విరూపాక్షిరెడ్డి, శ్రీనివాసయాదవ్, సికిందర్, మక్బూల్, తదితరులు పాల్గొన్నారు.

# సోలార్ రూఫ్ టాప్ నిర్మాణంలో మనమే ఆదర్శంగా నిలుద్దాం

## - మూడు మండలాల ప్రజలకు ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీరామ్ పిలుపు
## - ప్రభుత్వానికి విద్యుత్ విక్రయించేలా సోలార్ నిర్మాణం జరగాలన్న శ్రీరామ్

చెన్నేకొత్తపల్లి, జూలై 24 ప్రభాతవార్త

సోలార్ రూఫ్ టాప్, ఇంటిపై ఏర్పాటు చేసుకోవడంలో రాప్తాడు నియోజకవర్గంలోని చెన్నేకొత్తపల్లి, రామగిరి, కనగానపల్లి మండలాలు రాష్ట్రానికే ఆదర్శం గా నిలవాలని ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీరామ్ ప్రజలకు పిలుపునిచ్చారు, గురువారం ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన పథకం, సోలార్ రూఫ్ టాప్ నిర్మాణ ంపై చెన్నేకొత్తపల్లి మండలం నాగస ముద్రం గేట్‌లోని విద్యుత్ శాఖ ఏడి కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహిం చారు. ఈ సదస్సులో ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్, విద్యుత్ శాఖ ఎస్.ఈ సంపత్ కుమార్, ఇతర అధికా రు లు, సోలార్ కంపెనీ ప్రతినిధులు, బ్యాంకుల ప్రతినిధులు, టీడీపీ నాయ కు లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ప్రధానమంత్రి, సూర్యఘర్ పథకం ద్వారా అందించే సోలార్ ఎలా ఉంటుందన్న దాని పై ఇక్కడ ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఇది ఎలా పని చేస్తుంది, ఎంత ఖర్చు చేయాలి, ప్రభుత్వ సబ్సిడీ, బ్యాంకు రుణాలు, దీని వలన కలిగే లబ్ధి వంటి అంశాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లా డుతూ.. శ్రీసత్యసా యి జిల్లాలో ఈ కార్యక్రమాన్ని రాప్తాడు నియోజకవర్గం నుంచే ప్రారంభిం చడం సంతోషంగా ఉందన్నారు. ఇక్కడ ఏ పని మొదలు పెట్టినా అది విజయవంత మవుతుం దన్నారు. గతంలో సోలార్ ప్యానల్స్ చూసి దీని నుంచి కరెంట్ ఎలా వస్తుందని ఆశ్చర్యపోయే వారని, కానీ ఈ రోజు అన్ని ప్రాంతాల్లో ఇవి కనిపిస్తున్నా యన్నారు. వ్యవసాయ భూముల్లో సోలా ర్ ప్రాజెక్టులు మాత్రమే ఇప్పటి వరకు చూశారని, కానీ ఇప్పుడు మన ఇంటిపై వీటిని ఏర్పాటు చేయవచ్చన్నారు. మన ఇంటికి అవసరమైన విద్యు త్ ఉత్పత్తి చేసుకోవడంతోపాటు మిగిలిన విద్యుత్‌ను ప్రభుత్వాలకు విక్రయిం చవచ్చన్నారు. దీని ద్వారా విద్యుత్ బిల్లులను పూర్తిగా ఆదా చేసుకో వచ్చన్నా రు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇలాంటి టెక్నాలజీని ప్రతి నిత్యం ప్రోత్స హిస్తుంటారన్నారు. గతంలో విద్యుత్ బిల్లులు అధికంగా పెంచడం వలన



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత



సోలార్ రూఫ్‌టాప్ నిర్మాణాలు ప్రార ంభిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీరామ్‌లు

ఎవరైనా చిన్న లైట్ వేసుకో వాలంటేనే బిల్లులకు భయపడే పరిస్థితి ఉండేదన్నారు, అందుకే ప్రధాన మంత్రి మోదీ ఈ పథకాన్ని తీసుకొచ్చారన్నారు. సామాన్య ప్రజలకు విద్యుత్ భారం లేకుండా చూసే విధంగా ఇంటి పైన సోలార్ ఏర్పాటు చేసుకోవాల న్నారు. ఇందులో 60వేల వరకు సబ్సిడీ ఉంటుందన్నారు. ఎస్సీ, ఎస్టీలకైతే పూర్తి ఉచితంగా ఉంటుందన్నారు. బీసీలకు రాష్ట్ర ప్రభు త్వం అదనంగా 20వేల వరకు సబ్సిడీ ఇస్తోందన్నారు. దీనిపై ప్రజలకు అనేక సందేహాలు, అనుమానాలు ఉన్నా యని, వీటిని నివృత్తి చేయాల్సిన బాధ్యత అధికారు లపై ఉందన్నారు. గ్రామాల్లోకి వెళ్లి ప్రజలకు వీటి గురించి అవగాహన కల్పించాలన్నారు. ఏ ఇంటిపై ఎంత మేర సోలార్ ఏర్పాటు చేసుకోవచ్చు, దానికయ్యే ఖర్చు ఎంత, ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ ఎంత, బ్యాంకర్లు ఎంత రుణం ఇస్తారు, విద్యుత్ బిల్లు ఎంత ఆదా అవుతుందన్నది వారికి తెలియ జేయాలన్నారు. రుణాల విషయంలో బ్యాంకర్లు పాత వాటి గురించి ప్రసా వన తీసుకురా వద్దన్నారు. ఇక్కడ అధికారులు, ప్రజా ప్రతినిధులు సమిష్టిగా పని చేస్తే వందశాతం ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేయవచ్చని ఎమ్మెల్యే సునీత అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ముత్యాల రెడ్డి, మండల నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# సుపరిపాలనలో తొలి అడుగులో దూసుకుపోతున్న కాలువ

## తుఫాను సైతం లెక్కచేయకుండా ప్రజల మనసును గెలుచుకుంటున్న కాలువ
## అడుగడుగునా ఘన స్వాగతం పలుకుతున్న ప్రజలు

గుమ్మఘట్ట జూలై 24 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నటువంటి పథకాలను ప్రజల్లోకి తీసుకొని పోయి ప్రజల మనసును గెలుచుకొంటున్న ప్రభుత్వ విప్ రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గురువారం మండల పరిధిలోని భూపసముద్రం గ్రామంలో ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ ప్రభుత్వ పథకాలను అందినాయా లేదా అని గడపగడపకు వెళ్లి ప్రజలు దగ్గర మమేకమై ప్రజల మనస్సు ను గెలుచుకున్నారు వర్షం సైతం లెక్క చేయకుండా ప్రతి గడపకు ప్రభుత్వ విప్ కాలువకు ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా కాలువ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ం అమలు చేసినటువంటి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు ప్రజలు సంతోషంతో మాకు సూపర్ సిక్స్ లో పథకాలు అందుతున్నాయని హర్షం వ్యక్తం చేశారు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా ప్రభుత్వం నుంచి వచ్చేటువంటి అర్హులైన ప్రతి లబ్ధిదారునికి న్యా యం చేకూర్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుంది ఏ ఒక్కరికి అన్యాయం జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం కట్టుదిడ్డంగా పనిచేస్తుందని ఈ ఏడాదిలో రాష్ట్రంలోని ప్రజలకు సుపరిపాలన అందినదని మేము భావిస్తు న్నాము ప్రజలు కూడా సూపర్ సిక్స్ పథకాలు మాకు అందుతున్నాయి అం టున్నారు ఎన్నికల ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నామని విప్ కాలువ తెలిపా రుఒకే కుటుంబంలో ఐదుగురికి తల్లికి వందనం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గడపగడపకు ప్రభుత్వ విప్ కాలువ తుఫాను సైతం లెక్కచేయకుండా ప్రజల్లోకి ధైర్యంగా దూసుకుపోతున్నారు ఎన్ని కల చెప్పిన విధంగానే తల్లికి వందనం పథకం ద్వారా ఎంతమంది పిల్లలు న్నారు కొంతమందికి తల్లికి వందనం వర్తింపచేసి విద్యార్థులకు తల్లి అకౌంట్లో జమ చేయడం జరిగింది ఇదే సంద ర్భంగా భూపస సముద్రంలో కూడా ఒకే కుటుంబంలో ఐదు గురికి తల్లికి వందనం పథకం ద్వారా సొమ్ము తల్లి ఖాతాలో వేయడం జరిగినదని తల్లిదం డ్రులు వర్షం వ్యక్తం చేశారు పుట్టిన రోజు శుభా కాంక్షలు నవ్య సుపరి పాలన తొలి అడు గు కార్యక్ర మంలో గడపగ డపకు దూసుకుని పోతున్న విప్ కాలువ ఒక కుటుంబంలో నవ్య అనే పుట్టినరోజు అని తెలుసుకొని ఆ చిన్నారికి బహు మతిని అందజేసి నిండు నూరేళ్ల ఆయుష్ ఆరోగ్యాలతో దేవుడు చల్లగా కాపాడాలని విప్ కాలువ దీవించారు పింఛను 4000 ఇస్తున్నారు సార్ తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా సుపరిపాలన ప్రజల మధ్యకు అందుతున్నది అనేదానికి ఇదే నిదర్శ నం గతంలో మూడు వేల రూపాయలు వచ్చేది ఇప్పు డు నాలుగు వేల రూపాయలు ఇస్తున్నారు సార్ అంటూ వృద్ధురాలు విప్ కాలువకు సంతోషంతో కృతజ్ఞతలు తెలిపినది సుపరిపాలన తొలి అడుగు కార్యక్ర మానికి ప్రజలు వర్షం సైతం లెక్కచేయకుండా విప్ కాలువకు ఘన స్వాగతం పలుకు తూ సూపర్ సిక్స్ పథకాలు మాకు అందుతున్నాయి సార్ అంటూ వర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గిరి మల ప్ప క్లస్టర్ ఇంచార్జ్ కాలువ సన్నన్న తలారి వన్నూరు స్వామి హుస్సేన్ పగా కుల గోవిం దప్ప ఏరి స్వామి లోకేష్ ఎర్రంపల్లి నాగేంద్ర అజయ్ తిమ్మప్ప మారెంపల్లి రవి టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో కాలువ

# కోలాహలంగా హరి హర వీరమల్లు వేడుకలు - చక్రవర్తి ఆధ్వర్యంలో అన్నదానం

హిందూపురం జూలై 24 ప్రభాతవార్త

ఉప ముఖ్యమంత్రి, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు సినిమా రిలీజ్ వేడుకలు హిందూపురంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు చక్రవర్తి ఆధ్వర్యంలో అంగర ంగ వైభవంగా జరిగాయి. ముఖ్య అతిథిగా జనసేన పార్టీ అసెంబ్లీ ఇన్చార్జి ఆకుల ఉమేష్ హాజ ర య్యారు. స్థానిక లక్ష్మీ థియే టర్లో గురువారం ఉదయం సినిమా రిలీజ్ సందర్భంగా బాణా సంచా పేల్చుతూ జన సైనికులు, మెగా ఫ్యామిలీ అబి మానులు సంబరాలు చేసుకున్నారు.

అనంతరం ఏర్పాటు చేసిన భారీ కేకు ను ఉమేష్, చక్రి కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. తదుపరి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అభిమాన నాయకుడి సినిమా రిలీజ్ సందర్భ ంగా సేవా కార్యక్రమాలు కూడా పెద్ద ఎత్తున చక్రి నిర్వహించడం ఎంతో హర్షణీయమని ఈ సందర్భంగా పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆకుల ఆది, ముద్దిరెడ్డి పల్లి కుమార్, ఇందిరా నగర్ విజయ్, కుమార్, ఫణి, రాయల్ వెంకటేష్, విక్కీ, రాజు నూరుల్లా తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న దృశ్యం



అన్నదానం చేస్తున్న ఉమేష్, చక్రి

# కెఎస్ఆర్ హైస్కూల్ హెచ్ఎంగా లలితేశ్వరి - ఉత్తర్వులు జారీ చేసిన డీఈవో

వార్త ప్రభావం

అనంతపురం న్యూటౌన్, జూలై 24 ప్రభాతవార్త

.జిల్లా కేంద్రంలోని కెఎస్ఆర్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల రెగ్యులర్ హెచ్ఎం గత నెల పదవీ విరమణ పొందడంతో మరొకరికి హెచ్ ఎం (ఎఫ్ఏసీ) బాధ్యతలు అప్పగించకుండా విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యం చేయడంపై ఈనెల 24న వార్త దినపత్రికలో విద్యాశాఖ నిర్లక్ష్యం. ..హెచ్ఎం లేక జీతాలకు ఇక్కట్లు...! అనే శీర్షికతో కథనం ప్రచురితం అయ్యి ంది. ఈ కథనానికి డీఈవో ఎం.ప్రసాద్ బాబు స్పందించారు. డీవైఈవో ద్వారా వచ్చి న ఫైల్‌ను చూడగా...అందులో 15 మంది టీచర్లు నాట్ విల్లింగ్ ఇచ్చా రన్న విష యాన్ని చూసి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. వెంటనే రెండో సీని యర్ టీచర్ లలితేశ్వరి కు హెచ్ఎం (ఎఫ్ఏసీ)గా ఉత్తర్వులు జారీ చేసి ఆర్జేడీకి ర్యాటిఫికేషన్ పంపించారు. ఇక టీచర్ హెచ్ఎంగా శుక్రవారం బాధ్యతలు తీసుకొని...అదే రోజు లేదా శనివారం సాయంత్రం లోపు 48 మంది టీచర్లు, ఆరు మంది నాన్ టీచింగ్ ఉద్యో గులకు జూలై నెల జీతాలు బిల్లుల ను ట్రెజరీకి పంపిస్తే ఆగస్టు 1న వారి ఖాతాల్లో జమ అయ్యే అవకాశం వుంది. ఆ విధంగా టీచర్లు, ఉద్యోగులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

**ఎంఈవో-1కు విల్లింగ్...హెచ్ఎంకు నాట్ విల్లింగ్ :** కెఎస్ఆర్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న రెగ్యులర్ హెచ్ఎం గత నెల పదవీ విరమణ పొందడంతో అదే పాఠశాలలో పనిచేస్తున్న సీనియర్ టీచర్లకు హెచ్ఎం (ఎఫ్ఏసీ)గా బాధ్యతలు అప్పగించడానికి డీవైఈవో శ్రీనివాసరావు విల్లింగ్ అడగగా...అక్కడ పనిచేస్తున్న 48 మంది టీచర్లలో 14 మంది సీనియర్ టీచర్లు నాట్ విల్లింగ్ ఇచ్చారు. వారి తర్వాత ఉన్న 15వ నెంబర్ టీచర్ లక్ష్మీదేవి కూడా మొదట విల్లింగ్ ఇవ్వ దంతో ఇన్‌చార్జ్ హెచ్ఎ ంగా బాధ్యతలు అప్పగించారు. అయితే ఆ టీచర్ కూడా కొన్ని రోజుల కు నాట్ విల్లింగ్ ఇచ్చా రు. అయితే అదే పాఠశాలలో పనిచేస్తున్న టీచర్లు లక్ష్మీదేవి, మదమంచి శైలజ ఉమ్మడి జిల్లాలో ఖాళీగా ఉన్న ఎంఈవో-1 పోస్టుకు వెళ్లడానికి విల్లింగ్ ఇచ్చా రు. హెచ్ఎం పోస్టుకు విల్లింగ్ ఇచ్చి...ఎంఈవో-1 పోస్టుకు నాట్ విల్లింగ్ ఇవ్వడాన్ని చూసి ఇటు విద్యాశాఖ అధికారులు ఇతర టీచర్లు అసంతృప్తి వ్యక్తం చేశారు. సీనియర్ టీచర్ కె.సి.పద్మజ, రెండో సీనియర్ టీచర్ లలితేశ్వరి కూడా హెచ్ఎం పోస్టు కు నాట్ విల్లింగ్ ఇచ్చారు. వీరిద్దరు ప్రభుత్వం నుండి 24 సంవత్సరాల స్కేల్ తీసుకుంటున్నారు. వీరు హెచ్ఎం పోస్టుకు నాట్ విల్లింగ్ ఇచ్చినప్పుడు వారు తీసుకున్న 24 సంవత్సరాల స్కేల్ కూడా వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వ నిబంధన వుంది. అయితే విద్యాశాఖ అధికారులు ఆ విధంగా చర్యలు తీసుకుంటారా? లేదా? అన్నది వేచి చూడాల్సిందే...



# ఏడాదిలో జరిగిన అభివృద్ధి గురించి ప్రజలే చెబుతున్నారు

## - పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు - ఎన్.ఎస్.గేటులో జరిగిన సుపరిపాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత

చెన్నేకొత్తపల్లి, జూలై 24 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాది కాలంలో తాము చేసిన అభివృద్ధి గురించి ప్రజలే చెబుతున్నారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. మండల పరిధిలోని నాగసముద్రం గేట్ సమీప కాలనీలో గురువారం నిర్వ హించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఎమ్మెల్యే అక్కడికి చేరుకోగానే స్థానిక నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసు లు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు, అనంతరం ఆమె ఇంటింటికీ వెళ్తూ ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి వివరి ంచారు. గత ప్రభుత్వ పాలన ఎలా ఉంది, ఇప్పుడు ఎలా ఉందన్నది కూడా తెలుసుకున్నారు. తల్లికి వందనం, పింఛన్లు, ఉచిత గ్యాస్ సిలిండర్లు వంటివి అందాయా లేదా అని ఆరా తీశారు. ఇందులో చాలా మంది తమకు అన్ని పథకాలు అందుతున్నాయని హర్షం వ్యక్తం చేశారు. కాలనీ వాసులు కొన్ని సమస్యల్ని ఎమ్మెల్యే సునీత దృష్టికి తీసుకురాగా వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ ప్రతి ఇంట్లో సంక్షేమ పథకాలు అందుతున్నాయన్న సంతోషం కనిపి స్తోందన్నారు, ముఖ్యంగా తల్లికి వందనం పథకం బడికి వెళ్లే ప్రతి విద్యార్థికి 13వేల చొప్పున అందిందన్నారు. ఆగష్టు మొదటి వారంలో అ న్న దాత సుఖీభవ, ఆగష్టు 15 నుంచి ఆర్టీసీ బస్సుల్లో ఉచితప్రయాణం ఉంటుంద న్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ పథకాలన్నీ అమలు చేస్తు న్నా రన్నారు. పార్టీలకతీతంగా పార్టీలు చూడకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరి కి పథకాలు అందిస్తున్నామన్నారు. ఏడాది కాలంలో నియోజకవర్గం లోని అన్ని ప్రాంతాల్లో తాము చేసిన అభివృద్ధి కనిపిస్తోందని ఎమ్మెల్యే సునీత అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ముత్యాల రెడ్డి, పార్ల మెంటు ఉపాధ్య క్షులు దండు ఓబులేసు, స్థానిక నాయకులు కార్య కర్తలు పాల్గొన్నారు.



పాంప్లెట్లను పంచుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

# తోగటివీర క్షత్రియ సమాజం సేవలు అభినందనీయం - ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

రాయదుర్గం జూలై 24ప్రభాతవార్త

తోగటివీర క్షత్రియ సమాజం రాబోయే రోజుల్లో మరిన్ని మంచి పనులు చేయాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆకాంక్షించారు. రాయ దుర్గం పట్టణంలోని చౌడేశ్వ రి దేవాలయంలో గురువారం ప్రతిభావం తులైన విద్యార్థులకు తోగటివీర క్షత్రియ సంక్షేమ సమాజం ఆధ్వర్యంలో బహుమ తు లు అందచేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ... వెనుకబడ్డ ప్రాంతా భివృద్ధికి పనిచే యాలని ముఖ్యమంత్రి చంద్రబాబు రాయదుర్గం నియోజక వర్గానికి పంపారన్నారు. అభివృద్ధి, సంక్షేమానికి సమాన ప్రాధాన్యతనిస్తూ రాయదు ర్గాన్ని ముందుకు తీసుకెళ్లడానికి శక్తివంచన లేకుండా పని చేస్తున్నానన్నారు. కర్నూలు, అనంతపురం జిల్లాలో ఎవరికి ఇవ్వనంత మెజారిటీని గత ఎన్నికల్లో రాయదుర్గం ప్రజలు తనకు ఇచ్చారని హర్షం వ్యక్తం చేశారు. వారి చ్చిన బలంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి బాట పట్టిస్తున్నానన్నారు. చిన్న సన్న కారు రైతులు నిరుపేదలు, పేదలు, మైనా రిటీలు ఎక్కువగా ఉన్న ఈ ప్రాం తాన్ని రాబోయే నాలుగేళ్లలో మరిం త అభివృద్ధి చేసి చూపుతానని హామీ ఇచ్చారు. తోగటి వీర క్షత్రియ సమాజం ప్రతి ఏటా ప్రత్యేక కార్యక్రమా లను నిర్వహిస్తూ ప్రజల ఆధారా భిమానాలు పొందుతున్నారనారు. కమ్యూనిటీ భవన నిర్మాణం పూర్తి చేసుకోవటంతో పాటు అవసరమైన మరిన్ని పనులుకు వీలుగా స్థలాన్నీ కూడా తీసుకున్నారన్నారు. ఇదే విధంగా ఏటా ప్రజాపయోగ పనులు చేసుకునేలా తోగటివీర క్షత్రియ సమాజానికి ఆ చౌడే శ్వరి మాత అనుగ్రహం ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్ర మంలో పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, పోరాళ్ల పురు షోత్తం, గుద్దిటి లోకేష్,బేకరి తిప్పేస్వమి, సిమెంట్ సీనా తదితరులు పాల్గొన్నారు.



.సమావేశం లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే



విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న ఎమ్మెల్యే

# హాస్టల్స్‌ను తనిఖీ చేసిన సోషల్, బీసీ వెల్ఫేర్ డీడీ

అనంతపురం న్యూటౌన్, జూలై 24 ప్రభాతవార్త

నగరంలో గిల్డాఫ్ సర్వీస్ స్కూల్ పక్కన ఉన్న ఎస్సీ, బీసీ హాస్టల్స్‌ను సోషల్, బీసీ వెల్ఫేర్ డీడీ ఖుష్బూ కొఠారి గురువారం సాయంత్రం ఆకస్మి కంగా తనిఖీ చేశారు. మూడు హాస్టల్స్‌లోనూ మెనూను పరిశీలించారు. అలాగే ఎస్సీ ప్రీ మెట్రిక్ హాస్టల్‌లో వచ్చిన చిక్కిలను పరిశీలించి విద్యార్థులకు పంపిణీ చేశారు. అలాగే స్టోరూంలో కొత్త బియ్యాన్ని, సరుకులను పరిశీలిం చారు. అనంతరం ఎస్సీ పోస్ట్ మెట్రిక్ హాస్టల్ విద్యార్థినీలతో డీడీ మాట్లాడు తూ...ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో బాగా చదువుకుని ఉత్తీర్ణులు కావాలన్నారు. మన హాస్టల్స్‌ను మనమే శుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా చెత్త కుండీల్లోనే వేయాలని విద్యార్థినీలకు సూచించారు. చెడు ఆలోచనలకు దూరంగా ఉండాలని, మనం హాస్టల్స్‌కు ఎందుకోసం వచ్చామో అన్నది గుర్తుపెట్టుకోవాలన్నారు. వార్డెన్ చెప్పినట్లు నడుచుకో వాలని, హాస్టల్స్‌లో ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అయితే ప్రతి వారంలో శని, ఆదివారం నీళ్ల సమస్య వస్తుందని, మూడు హాస్టల్స్‌కు మోటర్లు ఉన్నాయని, అయితే ఒక వార్డెన్ మోటర్ వేయకపోవ డంతో ఆ హాస్టల్‌కు మాత్రం ఎక్కువ నీటి సమస్య వస్తుం దని, ఇదే విషయంపై ఎదురు బదురు ఉన్న వార్డెన్ల మధ్య గత కొన్ని నెలలుగా గొడవ జరుగుతుందని డీడీకి తెలియడం తో వార్డెన్లతో కలిసి స్వయంగా పైపులైను కనెక్షన్లను పరిశీలి ంచారు. ఈ సమస్యపై తాము ముగ్గురు కలిసి నగరపాలక సంస్థ కమిషన ర్‌ను కలిశామని వార్డెన్లు డీడీకి వివరించారు. శుక్రవారం కూడా మరొక సారి కమిషనర్‌ను కలవాలని, తాను కూడా ఒక సారి చెబుతానని డీడీ వార్డెన్లకు ఆదేశించారు. ముగ్గురు గొడవ పడకుండా బాగా కలిసి మెలిసి ఉంటూ విద్యార్థినీయులను బాగా చేసు కోవాలని వార్డెన్లకు సూచించారు.



ఎస్సీ హాస్టల్స్ విద్యార్థులకు చిక్కీలు పంపిణీ చేస్తున్న డీడీ ఖుష్బూ కొఠారి

# వైసిపి పాలకులు ఏపీకి రాజధాని పోలవరం లేకుండా చేశారు

పుట్టపర్తి టౌన్, జులై 24, ప్రభాతవార్త

గత ఐదేళ్ల వైసిపి పాలనలో అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తిగా నాశనం చేశారని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి విమర్శించారు. పుట్టపర్తి మండలం బొంతలపల్లి గ్రామంలో ఇంటింటికి కూటమి ప్రభుత్వ పాలన కార్యక్రమంలో భాగంగా గురువారం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజలకు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత ఐదేళ్ల వైసిపి పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఆర్థికంగా సర్వనాశనం చేశారన్నారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారంలోకి రాగానే అమరావతి రాజధాని ,పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. ఎన్నికలకు ముందు టిడిపి ప్రజలకు ఇచ్చిన హామీల్లో తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో చదివే ప్రతి విద్యార్థికి వారి తల్లి ఖాతాలో రూ.15 వేలు ప్రభుత్వం జమ చేస్తోందని తెలిపారు. అంతే కాకుండా 3వేలు ఉన్న పెన్షన్ రూ. 4 వేలకు పెంచి ప్రతినెల 1వ తారీ ఖున సాయంకాలం లోపు 64 లక్షల పేద కుటుంబాలకు పింఛన్లు మంజూరు చేసిన చేసిన రాష్ట్రం దేశంలో ఒకే ఒక్క ఆంధ్రప్రదేశ్ కే దక్కుతుందని తెలి పారు. అప్పుల రాష్ట్రానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంపద సృష్టించి కర్తగా అండగా ఉన్నారని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథం లో నడిపిస్తూ సమర్థవ ంతమైన సుపరిపాలనను చంద్రబాబు అందిస్తున్నారని తెలిపా రు. జగన్ రెడ్డి పాలనలో రాష్ట్ర ంలో ఆర్థిక విధ్వ ంసం కొనసాగిందని మరో 50 ఏళ్ల అభివృద్ధిలో రాష్ట్ర వెనుక బడి ందన్నారు. ఇలాంటి తరుణంలో అధి కారంలోకి వచ్చిన కూటమి ప్రభు త్వంలో అనేక సంక్షేమ కార్యక్ర మాలు అభివృద్ధి పథకాలు అమ లు చేస్తున్నారని తెలిపారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఏపి లో అభివృద్ధి జరుగుతోందని మరో ఐదేళ్లలో అభివృద్ధి ఆంధ్ర ప్రదేశ్‌గా మారుస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యే వెంట మండల టీడీపీ కన్వీనర్ పెదబల్లి ప్రాథమిక సహకార సొసైటీ అ ధ్యక్షులు విజయకుమార్ ,మాజీ జెడ్పిటిసి శ్రీ రామ్ నాయక్, బొమ్మ య్య, వెంగళమ్మ చెరువు సింగల్ విండో అధ్యక్షుడు శ్రీరామ్ రెడ్డి టిడిపి సీనియర్ నాయకులు పుల్లప్ప, సర్పంచ్ శ్రీనివాసులు,కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



.ఇంటింటికి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

# సాహితీ ధ్రువతార జాషువా

## అనంతలో ఘనంగా జాషువా 54వ వర్ధంతి కార్యక్రమం - మేయర్, డిప్యూటీ మేయర్ రాక

అనంతపురం, జూలై 24, (ప్రభాత వార్త బ్యూరో)

సామాజిక అసమానతలను, వివక్షతను ప్రశ్నిస్తూ, సాహిత్యంలో తనకం టూ ఒక ప్రత్యేకమైన ముద్ర వేసుకున్న నవయుగ కవి చక్రవర్తి, కవి కోకిల, కవితా విశారద, మధుర శ్రీనాథ ,మహాకవి గుర్రం జాషువా .సమాజంలోని అణచివేత, పీడనపై ధిక్కార స్వరం తో ప్రతిఘటించి, కుల మతాల గీతలకు అందని విశ్వనరుడుగామ సాహితీ క్షేత్రంలో ఎదిగి నమహోన్నత సాహితీ మూర్తి మహాకవి గుర్రం జాషువా. గబ్బిలం,పిరదౌసి ,ముంతాజ్ మహల్, కొత్తలోకం కాందశీకుడు, క్రీస్తు చరిత్ర వంటి ఖండ కావ్యాలు రాసి, ఖండ కావ్యాల రారాజుగా కీర్తి పొందారు. జాషువా సాహి త్యం సమాజాన్ని చీకటి నుండి వెలుగులోకి, అజ్ఞానం నుండి జ్ఞానంలోకి, నడిపిస్తూ అభ్యు దయ బాట చూపిస్తుంది అనడంలో అతిశయోక్తి లేదు అని అనంతపురం నగర పాలక సంస్థ మేయర్ మహమ్మద్ వసీం సలీం తన ప్రసంగంలో జాషువా సాహిత్య ని గురించి కొనియాడారు. మహాకవి గుర్రం జాషువా సాహిత్య పీఠం ఆధ్వర్యంలో గురువారం అనంతపురంలో నిర్వహించిన మహాకవి గుర్రం జాషువా గారి 54వ వర్ధంతి కార్యక్రమం లో మేయర్ వసీం ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. అదేవిధంగా అనంతపురం నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ కోగటంవిజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ జాషువా సాహిత్యం నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదా యకంగా నిలుస్తుంది అన్నారు

యువత జాషువా సాహిత్యాన్ని అధ్యయనం చేయవ లసిన అవసరం ఉందన్నారు. ఆర్ డి టి చైర్మన్ ఎం తిప్పేస్వామి మాట్లా డుతూ, జాషువా ఆత్మగౌరవ పతాక అని కొనియాడారు. జాషువా సాహి త్య పీఠం ప్రధాన కార్యదర్శి హెచ్ నాగ లింగయ్య మాట్లాడుతూ, అనంత పురం జిల్లాలో 30 సంవత్సరాల నుండి సాహిత్య పీఠం ఏర్పాటు చేసి, జాషువా సాహిత్యాన్ని సమాజానికి, కళాశాలల నుండి యూనివర్సిటీ విద్యా ర్థుల వరకు జాషువా సాహిత్యాన్ని విస్తృతంగా పరిచయం చేయడం జరుగు తుందన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధాన గేటుకి ఎదురుగా ఉన్న మహాకవి గుర్రం జాషువా విగ్రహానికి ప్రజా ప్రతినిధులు, వివిధ రంగాల నుండి విచ్చేసిన ప్రముఖుల చేత జాషువా విగ్రహానికి 54 వర్ధంతి సందర్భ ంగా ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాషువా సాహిత్య పీఠం ప్రధాన కార్యదర్శి హెచ్ నాగ లింగయ్య, డాక్టర్ నానీల నాగేంద్ర, పూజారి ఈరన్న, ఉల్లికల్లు మల్లికా ర్జున,, ఎ. ఓబుళపతి, దాస రి ఆదినారాయణ, శంకర్ కుళ్లాయప్ప, చంద్ర చెర్ల హ రి, చెట్ల ఈరన్న, షేక్ రియా జుద్దీన్, డాక్టర్ జూటూరు షరీఫ్, టీవీ రెడ్డి, తోట నాగరాజు, అశ్వర్థ రెడ్డి, డి కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు..





అనంతపురం నగరంలోని ఆర్ట్స్ కాలేజీ ఎదురుగా ఉన్న ప్రముఖ కవి గుర్రం జాషువా విగ్రహం వద్ద నేతలు, కవులు నివాళులర్పిస్తున్న దృశ్యం

# పోస్ట్ ఆఫీస్‌లో జరిగిన అవినీతి అక్రమాల పై విచారణ చేయాలని సిపిఎం ఆందోళన

బుక్కరాయసముద్రం, జూలై 24 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల పరిదిలోని దయ్యాల కుం టపల్లి,కొర్ర పాడు గ్రామా ల్లోని పోస్ట ఆఫీసుల్లో జరిగిన అవినీతి అక్రమాల పైన విచార ణచేసి సంబందిత అధికారుల పై చట్టపరమైయిన చర్యలు తీసుకోవా లని గురు వారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని పోస్టఆఫీస్ దగ్గర సిపి ఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆందోళనచేపట్టారు.ఈ సంద ర్భంగ సిపిఎం మండల నాయకులు మాట్లడుతూ జాతీయ ఉపాధి హామీప థకంలో సంబందించిన బిల్లులను గత 2020 నుండి 2024 వరకు ఆ గ్రామాల్లో పనిచేస్తున్న ఉపాధి హామీపథకం ఫీల్డ్ అసిస్టెంట్ గ్రామ స్థాయిలో పని చేస్తున్న బి.పి.యం ఇద్దరు కుమ్మకైయి దయ్యాలకుంటపల్లి గ్రామంలోనే 194 బోగస్ జాబ్‌కా ర్డులు పుట్టించి,54 మంది చనిపోయిన వ్యక్తుల పేర్ల మీద ఓటీపీల సహాయంతో దాదాపు 24 లక్షల రూపాయల ప్రభుత్వ సొమ్మును డ్రాచేశారని ఆరోపనలు వస్తున్నాయి.కేవలం రెండు గ్రామాల్లోనే ఇంత ఉంటే మండలంలో 19 గ్రామ పంచాయితీల్లో ఎంతజరిగి ఉంటుందని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.ఈ విషయం పై పోలీసుస్టేషన్ ల్లో ఫిర్యాదుచేసి అనంతరం బుక్కరాయసముద్రం పోస్టఆఫీసు బిపిఎం ను అవినీతి అక్రమాల పై అడిగితే నాకు తెలియదు గుర్తులేదని చెప్పడంతో ఆగ్రహం వ్యక్తంచేశారు.సిబ్బంది అక్రమాలకు పాల్పడుతుంటే బాధ్యత లేకుండా మాట్లడుతారా అంటూ నిలదీశారు.ఈ కార్యక్రమంలో మండల సిపిఎం కమిటి నాయకులు కుళ్ళాయప్ప, నాగేంద్ర,పుల్లయ్య, నెట్టికంటి,తదితిరులు పాల్గొన్నారు.



ఆందోళన చేస్తున్న సిపిఎం నాయకులు

# గాంధీనగర్‌లో మౌళిక సమస్యలు పరిష్కరించాలని సిపిఎం ధర్నా

బుక్కరాయసముద్రం, జూలై 24 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం పంచాయితీ పరిదిలోని గాంధీనగర్‌లో మౌళిక సమ స్యలు తాగునీరు,డ్రైనేజ్‌లు,వీది దీపాల సమస్యలు అధికంగా ఉన్నాయని సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో గురు వార ం సచివాలయం వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టారు.గాంధీనగర్‌లో దాదాపు 250 కుటుంబాలు జీవిస్త న్నారు.కాలనిలోని బ్రాందీషాఫ్ ప్రక్కన ఉన్న రెండు వీదుల్లో డ్రైనేజులు పూడిపోయి మురుగునీరు ఇండ్లముందరకు వస్తాఉన్నా యి.తాగునీటి సమస్య అధికంగా ఉంది.చేతిబోరుకు మెటర్ బింగించి కొళాయిద్వారా నీరు అందించాలని ,కాలనిలోని చివరి రెండు లైన్లోకు వీది దీపాలు లేక రాత్రి సమ యంలో పాము లు,తేళ్ళ ఇండ్లలోకి వస్తాఉ న్నాయని సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సంబందిత పంచాయితీ కార్యదర్శి పెద్దశ్రీనివాసులకు అంద జేశా మన్నారు. అనంతరం పంచాయితీ కార్యదర్శి మాట్లడుతూ కాలనీలోని సమ స్యలను త్వారలోనే పరిష్క రిస్తామన్నారు. సిపిఎం మండల కార్యదర్శి కుళ్ళా యప్ప ,నాగేంద్ర, నెట్టికంటి, పుల్లయ్య, చెన్నప్ప, నడిపక్క, వెంకటలక్ష్మి, ఉమా, సావిత్రి,దుర్గ,మల్లికార్జున గంగాధర్, గంగయ్యతదితిరులు పాల్గొన్నారు.



సచివాలయం వద్ద ధర్నాచేస్తున్న సిపిఎం నాయకులు

# జాతీయ స్థాయిలో ఉత్తమ గ్రామ పంచాయతీగా గొట్లూరు ఎంపిక...!

ధర్మవరం రూరల్ జూలై 24 ప్రభాతవార్త

ధర్మవరం మండల పరిధిలోని గొట్లూరు గ్రామ పంచాయతీని ఉత్తమ గ్రామ పంచాయతీగా కేంద్ర ప్రభుత్వం అధికార పూర్వకంగా ప్రకటించినట్లు ఎంపీడీవో సాయి మనోహర్ ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన ఉత్తమ గ్రామ పంచాయితీ జాబితాలో గొట్లూరు గ్రామ పంచాయితీకి చోటు దక్కడం హర్షించదగ్గ విషయమన్నారు. రాష్ట్రవ్యా ప్తంగా మూడు గ్రామ పంచాయతీలను ఎంపిక చేయగా అందులో ధర్మవరం మండల పరిధిలోని గొట్లూరు గ్రామం ఉండడం గొప్ప విశేషమని అధికారు లు గ్రామస్తులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఆగస్టు 15వ తేదీన ఎర్రకోటలో జరిగే స్వాతంత్య వేడుకలకు గ్రామ సర్పంచ్ పిట్ట నరసింహులు హాజరుకావాలని ఆహ్వానం అందడం జరిగిందని ఎంపీడీవో సాయి మనోహర్ తెలిపారు.